క్లుప్తంగా

కవి సమ్మేళనానికి ఆహ్వానం



పెద్దవంగర: అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు మండలంలోని వడ్డె కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేశ్వర్‌కు ఆహ్వానం అందింది. తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మే 8న హైదరాబాద్‌లోని త్యాగరాయగానసభలో సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. పరమేశ్వర్ కొంత కాలంగా పలు వేదికలపై సామాజిక అంశాలపై కవితా గానం చేస్తూ మన్ననలు పొందాడు. పరమేశ్వర్ ఎంపికపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర పంచాయత్ పరిషత్ అధ్యక్షుడిగా జలీల్



గార్ల: రాష్ట్ర పంచాయత్ పరిషత్ అధ్యక్షుడిగా గార్లకు చెందిన ఎంఏ జలీల్‌ను నియమిస్తూ శనివారం ఢిల్లీలో అఖిల భారత పంచాయత్ పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షుడు అశోక్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

రోటరీ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి



మహబూబాబాద్: రోటరీ క్లబ్ మానుకోట శాఖ సేవలు విస్తృతం చేయాలని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ రొటేరియన్ కె.శరత్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి రోటరీ క్లబ్ మానుకోట శాఖ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శరత్ మాట్లాడుతూ.. మానుకోట క్లబ్ చేసే కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానన్నారు. అనంతరం మానుకోట శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పది కంప్యూటర్లను గవర్నర్ శరత్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సాంబశివరావు, వైద్యనాథన్, సురేందర్‌రెడ్డి, కిషోర్ కుమార్, విజయ్, డోలి సత్యనారాయణ, బిక్కి వెంకటేశ్వర్లు, సదానందం పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులకు, యువతకు ఉన్నత చదువులతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తృతీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ఆటపాటలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌లు, అధ్యాపకులు అనిల్ కుమార్, సాంబశివరావు, శ్రీనివాస్, వినోద్‌కుమార్, రాజశేఖర్, అన్నపూర్ణ, హతీరాంనాయక్, ఖాసీం, సుమన్ పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి



బైక్‌పై పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తున్న హెచ్‌ఎం

కురవి: బడికి రాకుండా ఇంటి పట్టున ఉండి ఆటలాడుకుంటున్న విద్యార్థులను శనివారం బైక్‌పై ప్రాథమిక పాఠశాలకు తీసుకువచ్చి హెచ్‌ఎం ఉప్పలయ్య ఆదర్శంగా నిలుస్తున్నారు. బడీడు పిల్లలందరు బడిలో ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు హెచ్‌ఎం ఉప్పలయ్య తెలిపారు.

శ్రీశక్తి భవనం ప్రారంభమెప్పుడో?

- నిర్మించి సుమారు పదేళ్లు
- నిరుపయోగంగా భవనం



నిరుపయోగంగా ఉన్న శ్రీశక్తి భవనం

నర్సింహులపేట: మండల కేంద్రంలో డ్వాక్రా మహిళల కోసం నిర్మాణం చేసిన శ్రీశక్తి భవనం సుమారు 10సంవత్సరాలైన నేటికి ప్రారంభం కాలేదు. సుమారు రూ.22లక్షలకు పైగా నిధులతో 2015 సంవత్సరంలో అప్పటి ప్రజాప్రతినిధులు ఎంపీడీఓ కార్యాలయం పక్కన లెట్టకుంటలో నిర్మాణం చేశారు. మండలంలో 26 గ్రామ సమైఖ్య సంఘాలు, 650 డ్వాక్రా సంఘాలు, 7800 డ్వాక్రా మహిళలు సంఘాలకు ఉపాధి పనులు కల్పించడం కోసం శ్రీశక్తి భవనం నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ డ్వాక్రా మహిళల సంఘాలకు, మొదటి ఫ్లోర్ ఉపాధి హామీ పథకం ఆఫీస్ కోసం నిర్మించారు. నిధుల కొరతతో కొన్ని పనులు మిగిలిపోయాయి. ప్రస్తుత ఐకేపీ భవనం గదులన్నీ కుంగిపోతుండడం, కార్యాలయంలోకి చీడపీడలు, పాములు రావడం, సిబ్బంది, డ్వాక్రా మహిళలు భయపడుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు చేస్తున్నారు. ఎంపీడీఓ ఆఫీస్‌పై అరకొర వసతులతో ఈజీఎస్ కార్యాలయం నడుస్తుంది. వెంటనే ఉన్నాతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న శ్రీశక్తి భవనం ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నీటి విడుదలతో రైతుల సంబురాలు



మున్నేరువాగు నీటిలో సంబురాల్లో రైతులు

డోర్నకల్: డోర్నకల్ సమీపంలోని మున్నేరువాగు ఆనకట్టకు శనివారం పాకల నీరు చేరడంతో చాప్లా తండాతో పాటు పలు గ్రామాల రైతులు సంబరాలు జరుపుకున్నారు. గత కొంతకాలంగా మున్నేరువాగు చుక్కనీరు లేకుండా ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్న రైతులు మున్నేరువాగుకు పాకాల నుంచి నీరు చేరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చాప్లా తండాకు చెందిన రైతులు మోహన్, లక్ష్మణ్, సేట్రాం తదితరులు మాట్లాడుతూ.. మున్నేరువాగుకు నీటిని విడుదల చేయాలని ఎంపీ బలరాంనాయక్‌కు విజ్ఞప్తి చేయగా స్పందించిన ఎంపీ నీటిని విడుదల చేయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు గోపి, రాజారం, కీమా, శంకర్, బాలు, రామలింగాచారి, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలతో దగా..

మరిపెడ రూరల్: రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి రైతాంగాన్ని దగా చేస్తుందని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ ఆరోపించారు. శనివారం మండలంలోని గుండెపుడి గ్రామంలో అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, యామిని నారాయణ, ఏమనుసాబ్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపు అడ్డగింత

తొర్రూరు రూరల్: మండలంలోని నాంచారీమడూరు గ్రామ చెరువులో నుంచి అక్రమంగా లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న రేగడి మట్టి తరలింపును గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. అధికారులు స్పందించి చెరువులోని మట్టిని తరలించడం నిలిపి వేయాలని కోరారు.

విజయవంతం చేయాలి

గార్ల: ప్రతిఘటన పోరాట యోధుడు ముక్తార్‌పాషా స్థూపం ఆవిష్కరణ ఈనెల 15న బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉంటుందని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జడ సత్యనారాయణ అన్నారు. శనివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సక్రు, వీరభద్రం, ఇర్రి రవి, గణేష్, శంకర్, మాన్యా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



డోర్నకల్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు

డోర్నకల్: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని డోర్నకల్‌లో శనివారం హనుమాన్ భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. సీఐ బి.రాజేష్, ఎస్సైలు వంశీధర్, గడ్డం ఉమ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మజ్జిగ పంపిణీ చేసిన ముస్లింలు

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని డోర్నకల్‌లో ముస్లింలు మత సామరస్యాన్ని చాటుకున్నారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించగా ముస్లింలు మజ్జిగ పంపిణీ చేశారు.



గార్లలో బైక్ ర్యాలీ..

గార్ల: హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం గార్ల పురవీధుల్లో హిందువులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జై శ్రీరాం, జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు కార్యక్రమంలో గణేశ్, రూపన్ రమేశ్, కట్ట రమేశ్, కమల్ అగర్వాల్, మనోజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



బడిబాటలో ఉపాధ్యాయ బృందం

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.ఉప్పలయ్య అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంలో భాగంగా శనివారం పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రెడ్యాల, సోమ్లు తండ, కొల్లాపురం, బొద్దుగొండ గ్రామాల్లో విద్యార్థుల తల్లితండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తే కలిగే లాభాలను వివరించారు. పీఎంశ్రీ పథకం ద్వారా కంబాలపల్లి పాఠశాలలో కంప్యూటర్ విద్య, పలు రకాల కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి



మాట్లాడుతున్న మంద శంకర్

కేసముద్రం: భవన నిర్మాణ కార్మిక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషనపల్లి నవీన్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో భవన నిర్మాణ సంఘం మండల మహాసభలో వారు మాట్లాడారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, అధ్యక్షుడు చొప్పరి శేఖర్, ఇమామ్, దల్వాయి శ్రీను, కిషన్‌రావు, కట్కూరి శ్రావణ్, భాస్కర్, యాకయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

తొర్రూరు: పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎరుకల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. రాగిజావ, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, చిరుధాన్యాలతో లడ్డుతో పాటు పోషకాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు.

గూడూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ రామక్క అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు.

బీజేపీతోనే రాష్ట్రం అభివృద్ధి



గూడూరు: బీజేపీతోనే దేశంతోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, గ్రామగ్రామాన పార్టీ పటిష్టతే లక్ష్యమని బీజేపీ మండల కన్వీనర్ చెల్పూరు శ్రీశైలం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పల్లెకు వెల్దాం కార్యక్రమంలో పలు తండాలను సందర్శించి, ప్రజల సమస్యలను తెల్సుకున్నారు. బీజేపీ అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

నర్సింహులపేట: మండల కేంద్రంలో శనివారం అలువాల రవి వ్యవసాయ భూమిలో అంజనేయుని విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింహులపేట నుంచి క్రాస్ రోడ్డుకు వేళ్లే దారిలో పిచ్చిరాంతండా క్రాస్ వద్ద అలువాల రవి, రమ దంపతులు సొంత ఖర్చులతో భూమిలో గుడి నిర్మాణం చేపట్టారు. వేద పండితులు వేద మంత్రాలతో అంజనేయుని విగ్రహం ప్రతిష్ఠ చేశారు.

సభను విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్: బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్ల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, నాయకులు ప్రదీప్‌రెడ్డి, నలమాస ప్రమోద్‌గౌడ్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

కురవి: ఉపాధి జరిగే పనిప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. శనివారం సీరోలు మండలం చింతపల్లి, కొత్తూరు(సీ) గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో సర్వే చేసి కూలీలతో సమావేశం అయ్యారు. కార్యక్రమంలో తిరుపతి, నాగమణి, యాకూబ్, కృష్ణ పాల్గొన్నారు.

కంకర రహదారితో నరకయాతన



గిరిజనులతో కలిసి నిరసన తెలుపుతున్న రమేశ్‌నాయక్

మరిపెడ రూరల్: కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కంకర పరిచిన రహదారిలో ఏడాదిన్న కాలంగా గిరిజన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని లంబాడీల ఐక్య వేదిక (లైవ్) రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం కంకర పరిచిన రహదాలో రహదారిలో సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపట్టి ప్రజలకు సురక్షిత బాట సౌకర్యం కల్పించాలని, లేని క్రమంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తండా నాయకులు రామునాయక్, లచ్చ, లింగ, సూర, కాంతమ్మ పాల్గొన్నారు.

వనజీవి రామయ్య మృతికి నివాళి



కురవి: మొక్క నాటి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ అర్బన్: వనజీవి రామయ్యకు నివాళులర్పిస్తున్న దైద వెంకన్న, వనప్రేమికులు

కురవి: ప్రకృతి ప్రేమికుడు కోటికి పైగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిచిన వనప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి చెందడంతో ఆయన గుర్తుగా శనివారం మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.రవికుమార్, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వంగ సురేష్, రవికుమార్, రాజేశ్వరి, కిషన్, కాశీనాథ్, వసంత భవాని నరేష్ పాల్గొన్నారు.

కేసముద్రం: వనజీవి రామయ్య మృతికి సంతాపంగా మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రంవిలేజ్ జడ్పీహైస్కూల్ ఆవరణంలో మొక్కలు నాటి ఉపాధ్యాయులు శనివారం సంతాపం తెలిపారు. ఉపాధ్యాయులు లింగమూర్తి, సుధాకర్, శరత్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: ఖమ్మంలో వనజీవి రామయ్య గుండెపోటుతో మృతిచెందగా మానుకోట హరితమిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న రామయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వన ప్రేమికులు వెంకటయ్య, సాంబయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు నిర్మించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న టీపీజేఏసీ బాధ్యులు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణానికి చర్య తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టీపీజేఏసీ స్టేట్ కో కన్వీనర్ మైస శ్రీనివాసులు, కన్వీనర్ మామిడాల సత్యనారాయణ మాట్లాడుతూ.. 1952లో నిర్మించిన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోని తరగతి గదులు శిథిలావస్థలో ఉండి బోధనకు అనుకూలంగా లేవని తెలిపారు. కార్యక్రమంలో షేక్ జానీ, సోమ విష్ణువర్ధన్, లింగ్య, చైతన్య, శంతన్ రామరాజు, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వేంకటేశ్వరస్వామి కల్యాణం

కురవి: మండలంలోని కందికొండ గ్రామ శివారులోని కందగిరి పర్వతం వద్ద శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో జంగాల చిన్న భాస్కర్, నర్సింహా, పండితులు ప్రసాద్‌శర్మ, వినయ్ శర్మ పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో పూజలు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని అయోధ్య గ్రామంలో ఇటీవల నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త సుతారపు వెంకటనారాయణ, టీడీపీ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు, రామచంద్రమ్మ, ప్రేమ్‌చంద్ వ్యాస్ పాల్గొన్నారు.

అన్నదానం..

నెల్లికుదురు: మండల కేంద్రంలోని శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ భూనీలా సమేత శ్రీ రంగనాథ స్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు.

అన్నప్రసాదం పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం శ్రీరామ ఆలయం వద్ద నిత్య అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ రాంశెట్టి వీరేందర్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పద్మం ఉపేంద్రమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడు పద్మం చిన్నబిక్షపతి, కోశాధికారి చిట్టిమల్ల శ్రీను పాల్గొన్నారు.

శుభకరం.. సుదర్శన యజ్ఞం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సుదర్శన యజ్ఞం పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు భాగవతుల వంశీకృష్ణమాచార్య భక్తుల గోత్ర నామాలపై అర్చన చేసి సుదర్శన యజ్ఞంలో ఆహుతులు సమర్పించి పూర్ణాహుతి జరిపి ఆశీర్వచనాలు అందజేశారు.

నాగేంద్రస్వామి కల్యాణ మహోత్సవం

తొర్రూరు: పట్టణంలోని పంచముఖ నాగేంద్రస్వామి ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం నాగేంద్రస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అర్చకులు ఓలేటి గీతాచార్యులు, యాదగిరి ఆచార్యులు శాస్త్రోక్తంగా కల్యాణ తంతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపారపు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కల్లూరి నాగేంద్రచారి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణస్వాముల కల్యాణం

గార్ల: గార్ల లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో లక్ష్మీనారాయణస్వాముల కల్యాణ మహోత్సవంను శనివారం అంగరంగ వైభవంగా పూజారి కేఎల్‌ఎన్ చార్యులు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పీతలపై బనుకు శ్రీనివాస్‌యాదవ్ ప్రమీల, బనుకు ఓబుల్‌రాజు అన్నపూర్ణ, మురళీ కృష్ణ నేతారాణి దంపతులు కూర్చున్నారు.

సంక్షేమ పథకాలకు ఆదరణ

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మండలంలోని రాముతండా, అమ్మపాలెం, తహసీల్దారు బంజర గ్రామాల్లో శనివారం జైబాపూ, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డీఎస్ జగదీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, నాయకులు వెంకన్న, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో అటెండర్ మృతి

మరిపెడ: మరిపెడ మాకుల ఆలయానికి చెందిన అటెండర్ మచ్చర్ల ఉప్పలయ్య (44) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష, గుండగాని వెంకన్న నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యుత్‌షాక్‌తో కాడెద్దు..

తొర్రూరు రూరల్: ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకడంతో షాక్‌కు గురై ఓ కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని జమస్తాపురం గ్రామ శివారు రూపాతండాలో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతు భూక్యా రవి కథనం ప్రకారం.. రోజువారీగా తన కాడెడ్లను తండా శివారులోకి మేత కోసం తీసుకెళ్లాడు. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఓ కాడెద్దు తాకడంతో వెంటనే షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.70వేల విలువ చేసే కాడెద్దు మృతి చెందడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరుగా విలపించాడు.

క్రైం కార్నర్..

బావిలో పడి వ్యక్తి మృతి

డోర్నకల్: ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి బావిలో శవమై కనిపించిన సంఘటన డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని సోమ్లాతండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమ్లాతండాకు చెందిన తేజావత్ రవి(43) శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదు. శనివారం సోమ్లాతండా సమీపంలోని బావిలో మృతదేహం ఉందన్న సమాచారం మేరకు కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా బావిలో రవి మృతదేహం కనిపించింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరి వేసుకుని బిహార్ కార్మికుడు..

నెల్లికుదురు: మనస్తాపం చెందిన బిహార్ కార్మికుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. ఈసంఘటన మండలంలోని నర్సింహులగూడెం గ్రామ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ హైవే క్యాంపు కార్యాలయం ఆవరణంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేశ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల కోసం మండలంలోని నర్సింహులగూడెం గ్రామ పరిధిలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైవే నిర్మాణ పనుల్లో కూలీ పనులు చేయడానికి బిహార్ రాష్ట్రం వెస్ట్ చాంపరన్ జిల్లా చాన్‌పాటియా మండలం బకులాహార్ మట్ గ్రామం గౌహాటోలా వీధికి చెందిన మన్‌జిత్ కుమార్ (22) 6నెలల క్రితం చేరినట్లు తెలిపారు. గత 10రోజుల నుంచి మృతుడు తన తల్లిదండ్రులతో తరచూ ఫోన్లో మాట్లాడుతూ బాధపడుతుండే వాడని తెలిపారు. ఈక్రమంలో శనివారం ఉదయం లేచి చూసే వరకు మన్‌జిత్ కుమార్ పడుకున్న చోట లేడన్నారు. క్యాంపులో వెతకగా వేపచెట్టుకు టవల్ సహాయంతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి గ్రామస్తుడు తోటి కూలీ శిప్‌షా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

ఉయ్యాలవాడలో..

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన మందపల్లి రవీందర్(42) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన రవీందర్ కొంత కాలంగా మానసిక సమస్యలతో బాధ పడుతున్నాడు. శనివారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయటకు వెళ్లి తనకు చెందిన మరో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు డోర్నకల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శనివారం రెండు బైక్‌లు ఢీకొనగా ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన గాదేగాని రమేశ్ తన కమారుడితో కలిసి తొర్రూరు వెళ్లి వస్తు రోడ్డుపై ఆగాడు. ఆగిన బైకును తొర్రూరు నుంచి వస్తున్న మరో బైకు ఢీకొట్టింది. దీంతో రమేశ్, అతడి కుమారుడికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.